(v) ఒక దానిని నిగమ నికాయము సొంతముగా మరొక దానిని, నిగమ నికాయములు, భాగస్వాములుగా ఉన్న ఫర్ము సొంతముగా కలిగి యున్నయెడల, అధిక సంఖ్యలో అట్టి నిగమ నికాయముల ఈక్విటీ వాటాలను నేరుగాగాని, పరోక్షముగా గాని ఒకే వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయము నిగమిత మొనర్చబడినదైనను కాకున్ననూ, సొంతముగా కలిగియున్నచో;

(బి) సంబంధిత వార్తాపత్రిక స్థాపనల మధ్య కార్యనిర్వహణ పరమైన సమగ్రత ఉన్నయెడల

ఉమ్మడి నియంత్రణలో ఉన్నట్లుగా భావించవలెను."

# వర్కింగు జర్నలిస్టుల మరియు ఇతర వార్తాపత్రిక ఉద్యోగుల (సేవా షరతులు) మరియు వివిధ నిబంధనల చట్టము, 1955

(1955 లోని 45వ చట్టము)

(20 డిసెంబరు, 1955)

వార్తాపత్రిక స్థాపనలలో పెట్టుకొనబడిన వర్కింగు జర్నలిస్టుల మరియు ఇతర వ్యక్తుల సేవాషరతులను కొన్నింటిని క్రమబద్ధము చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఆరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది.

## అధ్యాయము - 1

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును, *వర్కింగు జర్నలిస్టుల మరియు ఇతర వార్తాపత్రిక ఉద్యోగుల (సేవాషరతులు) మరియు వివిధ నిబంధనల చట్టము, 1955 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప-- నిర్వచనములు.

(ఎ) 'బోర్డు' అనగా,--

(i) *వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి, 9వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన వేతనబోర్డు అనియు;

(ii) జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులకు సంబంధించి, 13-సి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన వేతన బోర్డు అనియు

అర్థము;

(బి) 'వార్తాపత్రిక' అనగా సార్వజనిక వార్తలను, లేక సార్వజనిక వార్తలపై వ్యాఖ్యానములను కలిగియున్న ఏదేని నియతకాలిక ముద్రిత రచన అని అర్థము, మరియు ఈ పదపరిధియందు కేంద్ర ప్రభుత్వము ఆయా సమయము లందు రాజపత్రములో ఈ విషయమున అధిసూచించునట్టి ఇతర వర్గపు నియతకాలిక ముద్రిత రచన చేరియుండును;

(సి) 'వార్తాపత్రిక ఉద్యోగి' అనగా ఎవరేని *వర్కింగు జర్నలిస్టు అని అర్థము, మరియు ఈ పదపరిధియందు ఏదేని వార్తాపత్రిక స్థాపనలో లేదా దానికి సంబంధించి ఏ పనినైనను చేయుటకు నియమితుడైన ఎవరేని ఇతర ఉద్యోగి చేరి యుండును;

(డి) 'వార్తాపత్రిక స్థాపన' అనగా ఒకటి లేక అంతకెక్కువ వార్తాపత్రికలను తీయుటకు లేక ప్రచురించుటకు లేక ఏదేని వార్తా ఏజెన్సీని లేక సిండికేటును నడుపుటకు ఎవరేని వ్యక్తియొక్క లేక నిగమితమైనదైనను కాకున్నను, వ్యక్తుల నికాయము యొక్క నియంత్రణ క్రిందనున్న స్థాపన అని అర్థము; మరియు

*శ్రమజీవి పాత్రికేయులు

ఈ పదపరిధియందు అనుసూచి క్రింద ఒక స్థాపనగా నిర్దిష్టపరచబడిన వార్తాపత్రిక స్థాపనలు చేరియుండును.

విశదీకరణ:- ఈ ఖండము నిమిత్తము.

(ఎ) వార్తాపత్రికల స్థాపనలలోని వివిధ శాఖలు, బ్రాంచీలు మరియు కేంద్రములు ఆ స్థాపన యొక్క భాగములుగా పరిగణించబడవలెను.

(బి) ప్రింటింగు ప్రెస్సు యొక్క ప్రధాన వ్యాపారము, వార్తాపత్రిక ముద్రణ అయినచో, అది వార్తాపత్రిక స్థాపనగా భావించబడవలెను."

(డిడి) '*జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగి' అనగా ఏదేని వార్తాపత్రిక స్థాపనలో లేదా దానికి సంబంధించి ఏ పనిన్నైనను చేయుటకు నియమితుడైన వ్యక్తి అని అర్థము, ఈ పదపరిధియందు ఈ క్రింది వారు చేరరు--

(i) వర్కింగు జర్నలిస్టుగా పనిచేయుచున్న వ్యక్తి;

(ii) ముఖ్యముగా నిర్వహణ మరియు పరిపాలక హోదాలో నియమితుడైన వ్యక్తి; లేక

(iii) పర్యవేక్షక హోదాలో నియమితుడైయుండి, తన పదవికి సంబంధించిన విద్యుక్త ధర్మములచేగాని, తనయందు నిహితమైన అధికారములచేగాని ముఖ్యముగా నిర్వహణ స్వభావముగల కృత్యములను నిర్వర్తించుచున్న వ్యక్తి;

(ఇ) 'విహిత' అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఇఇ) ట్రిబ్యునలు అనగా,--

(i) *వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి, 13-ఎ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునలు; అనియు

(ii) *వర్కింగు జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులకు సంబంధించి 13-డిడి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునలు అనియు

అర్థము.

(ఇఇఇ) "వేతనములు" అనగా, అభివ్యక్తమైనదైనను, గర్భితమైనదైనను ఉద్యోగ నిబంధనలను నెరవేర్చినచో వార్తాపత్రిక ఉద్యోగికి, అతని ఉద్యోగము విషయములో లేక అట్టి ఉద్యోగములో చేసిన పని విషయములో చెల్లించవలసినట్టి డబ్బు రూపములో తెలుపుటకు వీలున్న ప్రతిమూల్యమంతయు అని అర్థము; ఈ పదపరిధియందు-

(i) తత్సమయమున వార్తాపత్రిక ఉద్యోగి హక్కు కలిగియున్న (కరువు బత్తెముతో సహా) అట్టి బత్తెములు;

---

*పాత్రికేయుడుకాని